June 2019

జూన్ 2019

# విజిలెంట్

A Monthly Journal of SBISUHC

SBISUHC

*Rights without duties make anarchy Duties without rights make slavery*

\- Francis Bacon

*Eternal Vigilance is the price of liberty* - **Jawaharlal Nehru**

## యూనియన్ డే సందర్భంగా గుంటూరులో "ధరణి తారక్ భవన్" ప్రారంభోత్సవం






**యూ**నియన్ డే సందర్భంగా మన ప్రియతమ దివంగత నేత కీ॥శే॥కా॥వై.తారకనాథ్‌గారి జ్ఞాపకార్థం 'యూనియన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ' లో భాగంగా సామాజిక సేవా కార్యక్రమాలను ప్రతి సంవత్సరము జరుపుకుంటున్నాము.

జూన్ 20, 2019 యూనియన్ డే ను పురస్కరించుకుని మన ఫెడరేషన్ అధ్యక్షులు మరియు మన యూనియన్ ప్రధాన కార్యదర్శి కా॥ వి.వి.ఎస్.ఆర్.శర్మ గుంటూరు పట్టణంలో నిర్మించిన 'ధరణి తారక్ భవన్' ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన గృహప్రవేశ మరియు పూజా కార్యక్రమంలో కా॥వి.వి.యస్.ఆర్.శర్మ మరియు మన యూనియన్ అధ్యక్షులు కా॥రాధాకృష్ణన్‌లు సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ ప్రారంభోత్సవ వేడుకలకు గుంటూరు మాడ్యూల్‌లోని సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

గుంటూరు నడిబొడ్డున ఎస్.బి.ఐ.ఎస్.యు.హెచ్.సి మరియు క్రెడిట్ సొసైటీ గుంటూరు ఆధ్వర్యంలో అతి సుందరంగా నిర్మించబడిన 'ధరణి తారక్ భవన్' ను ప్రారంభించటం ఆనందంగా ఉందని కా॥వి.వి.యస్.ఆర్.శర్మగారు అన్నారు. ధరణి తారక్ భవన్ నిర్మాణంలో గుంటూరు మాడ్యూల్ ఆఫీస్ బేరర్లు, సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కా॥సయ్యద్ అబ్దుల్ సలాం, కా॥పి.వెంకటేశ్వర్‌రావులు ప్రత్యేక శ్రద్ధతో భవన నిర్మాణం సకాలంలో సుందరంగా పూర్తి అయ్యేందుకు సహకరించారన్నారు. కా॥తారక్‌నాథ్ వర్ధంతిని యూనియన్ డే గా








జరుపుకోవటం వల్ల మన స్మృతిపథంలో కా॥తారక్‌నాథ్ ఎల్లకాలం నిలిచిపోతారన్నారు. ఈ రోజు ఎస్.బి.ఐ.ఎస్.యు.హెచ్.సి. శాఖలన్నింటిలోను కా॥తారక్‌నాథ్‌ను స్మరించుకుంటూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు జరగటం తనకు సంతోషాన్ని కలిగిస్తోందని, ఇది మన యూనియన్‌కి గర్వకారణమని భావోద్వేగంతో తెలిపారు. ఇంకా పూర్తి కావాల్సిన పనులను త్వరలోనే పూర్తిచేసి, గెస్ట్‌హౌస్‌ను సభ్యులకు అందుబాటులోకి తీసుకురావటం జరుగుతుందని కా॥శర్మ సభ్యుల కరతాళధ్వనుల మధ్య తెలియచేశారు.



కా॥ఎన్.రాధాకృష్ణన్ మాట్లాడుతూ కా॥తారక్‌నాథ్ వంటి మహానాయకుని నేతృత్వంలో పనిచేయటం తన అదృష్టం అన్నారు. తారక్‌నాథ్ వంటి నేతలు అరుదుగా ఉంటారని, వారి ఆశయాలను సాకారం చేసుకుంటూ యూనియన్ ముందుకు సాగుతున్నదని, యువకామ్రేడ్లు రాబోయే రోజుల్లో యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలన్నారు.

ఈ సందర్భంగా కా॥ప్రసాద్ మరియు కా॥ సలామ్‌లు మాట్లాడుతూ, ఈ భవన నిర్మాణంలో కా॥శర్మగారు చాలా శ్రద్ధ కనబరిచారని తెలియచేశారు. నిర్మాణ సమయంలోని అన్ని సందర్భాల్లో ఆయన సునిశిత పర్యవేక్షణ మరియు సరైన నిర్ణయాలవలననే ఈ గెస్ట్ హౌస్ ఇంత చక్కగా రూపుదిద్దుకొందని, స్థలము కొన్న దగ్గరనుండి, ప్లాన్ తయారు చేయటంలో నాణ్యమైన మెటీరియల్ సమకూర్చుకోవటంలో, గదులను సముచితమైన వుడ్‌వర్క్ మరియు అలంకరణతో తీర్చిదిద్దటంలో మరియు ఫ్లోరింగ్ విషయంలో ఆయన కృషి మరువలేనిదని, ఇంత త్వరగా, చక్కగా ఈ భవనం నిర్మాణాన్ని పూర్తి చేయగలిగామంటే దానికి ప్రధాన కారణం కా॥శర్మగారేనని సభికుల నినాదాల మధ్య తెలియచేశారు.

అసిస్టెంట్ జనరల్ సెక్రటరీలు కా॥ఎన్.శ్రీనివాసాచార్యులు, కా॥ పి.వెంకటేశ్వరరావు మరియు సొసైటీ డైరెక్టర్లు, మాడ్యూల్ రీజనల్



సెక్రటరీలు సభలో పాల్గొన్నారు. తమ కార్యవర్గ సభ్యులు ఇచ్చిన నినాదాలు సభ్యులను ఉత్సాహపరచటమేకాక సభ్యులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

యూనియన్ డే సందర్భంగా గుంటూరులోని ఎస్.బి.ఐ.శాఖలలో పనిచేస్తున్న 150 మంది టెంపరరీ మెసెంజర్లకు దుస్తులు పంపిణీ చేశారు. అన్నదాన సేవా కార్యక్రమంలో పాల్గొంటున్న గుంటూరు శ్రీ సత్యసాయి ఎడ్యుకేషన్ అండ్ సర్వీస్ సొసైటీ వారికి రెండు బీరువాలు, ఎనిమిది కుర్చీలు, దయా హృదయ సేవా సంస్థ వారికి ఒక రిఫ్రిజిరేటర్‌ను బహూకరించారు. కా॥ వివిఎస్ ఆర్ శర్మ, కా॥ఎన్. రాధాకృష్ణన్‌ల చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది.



## హెడ్ క్వార్టర్స్

యూనియన్ డే సందర్భముగా కా॥తారకనాథ్‌గారు నిత్యం సందర్శించుకునే కందస్వామి లేన్‌లోని సాయిబాబా ఆలయంలో అర్చన, అభిషేకం మొదలగు కార్యక్రమాలు నిర్వహించి తదనంతరం చాదర్‌ఘాట్ సాయిబాబా ఆలయంలో పేదలకు అన్నదానం నిర్వహించారు.

యూనియన్‌డేను పురస్కరించుకుని హైదరాబాద్ మరియు అమరావతి సర్కిళ్ళలోని సభ్యులు, కార్యకర్తలు కా॥తారకనాథ్‌కు ఘనంగా నివాళులర్పించి పలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలను వివరంగా పొందుపరుస్తున్నాం.








## వరంగల్, నిజామాబాద్, నల్గొండ రీజనల్ ఆఫీస్‌లు












| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| కరీంనగర్ | రెడ్‌క్రాస్ సొసైటీలో రక్తదానం చేశారు. |
| | స్పందనలోని అనాధ బాలురకు పండ్లు, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. |
| ఖానాపూర్, పెంబి, లింగాపూర్, తిమ్మాపూర్, కడెం | రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| నిర్మల్ | చిట్యాలలోని జడ్పీ.ఎస్.ఎస్.పాఠశాలకు 3 సీలింగ్ ఫ్యాన్లు, విద్యార్థులకు రాత పుస్తకాలు, పెన్నులు, చార్టులు వితరణ చేశారు. |
| ముత్తంగి | ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. |
| నారాయణపేట, ఉట్కూరు,దామరగిద్ద | ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. |
| మక్తల్ ఎ.డి.బి,మక్తల్, కనుకుర్తి, మరికల్, జక్లేర్ | స్థానిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. |
| జడ్చెర్ల, మిడ్జిల్, బాలానగర్, | బీరువా వితరణ చేశారు. |
| మహబూబ్‌నగర్, భూత్‌పూర్, హన్వాడ, కొర్లకొండ, కందూర్, అడ్డాకల్, దేవరకొండ, ఆర్.బి.ఒ., ఎల్.బి.ఒ. | స్థానిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. |
| మద్దూరు, రేనివెట్ల | అనాధ పిల్లలకు ప్లేటులు, గ్లాసులు పంపిణీ చేశారు. |
| జాజాపూర్ | జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. |
| నవాబ్‌పేట్, మరికల్, ఉదిత్యాల్, కొల్లూరు | స్థానిక ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంచిపెట్టారు. |
| కోస్గి, సర్జఖాన్‌పేట, వెన్నుచేడు, గండీడ్, మహమ్మదాబాద్ | స్థానిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. |

## విజయవాడ రీజనల్ ఆఫీస్





| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| కవిటం | వృద్ధులకు బట్టలు, విద్యార్థులకు బ్యాగులు, పుస్తకములు పంపిణీ చేశారు. |
| కైకలూరు | బిసి బాలికల వసతిగృహంలో విద్యార్థులకు పెన్నులు పంపిణీ చేసి అల్పాహారం అందించారు. |
| లింగపాలెం, ధర్మాజీగూడెం | M.P.P. పాఠశాలలోని విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్, పాఠ్యపుస్తకాలు, రాత పుస్తకాలు, పెన్నులు, మిఠాయిలు వితరణ చేశారు. |

## విశాఖపట్నం రీజనల్ ఆఫీస్









| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| విశాఖపట్టణం | ప్రేమ సమాజంలోని కుష్ఠ వ్యాధిగ్రస్తులకు టవళ్ళు, టి-షర్ట్‌లు అందచేశారు. 4 ఫ్యాన్‌లు అందచేశారు. రక్తదాన శిబిరం నిర్వహించారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. |
| శ్రీకాకుళం | రక్తదాన శిబిరం నిర్వహించారు. బెహరా మానసిక మనోవిజ్ఞాన కేంద్రానికి బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కొరకు స్టీల్ అందించారు. మానసిక వికలాంగులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. |
| విజయనగరం | ద్వారకామయి అంధుల పాఠశాలలో విద్యార్థులకు జింక్‌షీట్ బాక్సులు అందించారు. |

## గుంటూరు రీజనల్ ఆఫీస్





| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| మాచెర్ల | ఆత్మకూరు వద్ద గల కాశీనయన వృద్ధాశ్రమంలో వృద్ధులకు బియ్యం, పప్పు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. |
| ఒంగోలు | ఘోషాసుపత్రి ఆవరణలోని బి.సి.బాలికల వసతి గృహంలో సీలింగ్ ఫ్యాన్లు, వాటర్ ట్యాంక్‌ల మీద మూతలు, ఫలహారాలను పంపిణీ చేశారు. |
| | టిడిపి కళ్యాణ మండపం వద్ద గల ఎస్సీ బాలికల వసతి గృహంలో మిక్సర్ గ్రైండర్, కుర్చీలు అందించారు. |

# తిరుపతి రీజనల్ ఆఫీస్








| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| తిరుపతి | తిరుపతి ఎ.ఒలో రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| | అభయక్షేత్రం, అక్షయక్షేత్రంలో వృద్ధులకు, పిల్లలకు అన్నదానం, పండ్లు మరియు బిస్కెట్లు పంపిణీ చేశారు. |
| పాకాల | ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. |
| తిరుపతి మెయిన్ | అన్నదానం చేశారు. |
| నెల్లూరు, కావలి | రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| పులివెందుల | రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| రాయచోటి | ప్రభుత్వ ఆసుపత్రి, వృద్ధాశ్రమాలలో పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. |
| బద్వేల్, బద్వేల్ టౌన్, బ్రహ్మంగారి మఠం | అనాధ ఆశ్రమంలో పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. |

# కర్నూలు రీజనల్ ఆఫీస్








| యూనిట్ పేరు | సేవా కార్యక్రమ వివరములు |
|---|---|
| కర్నూలు | 1. రక్తదాన శిబిరం నిర్వహించారు. |
| | 2. అమ్మ అంధుల పాఠశాలలో పిల్లలకు బ్రెయిలీ పలకలను, సీలింగ్ ఫ్యాన్‌లను విరాళంగా అందించారు. |
| | 3. ఆది ఆంధ్ర అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. |
| నంద్యాల | 1. 'ఎయిడ్స్ పరివర్తన్ స్కూల్ హెచ్ఐవి సోకిన విద్యార్థులకు మందులు, పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు. |
| | 2. ఎస్‌పిజి కాంపౌండ్‌లోని అంధ విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, కుర్చీలు, టవళ్ళు టూత్‌బ్రష్ & పేస్ట్ అందించారు. |

| | |
|---|---|
| | 3. ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల విద్యార్థులకు లంచ్ బ్యాగ్, పుస్తకాలు, స్టేషనరీ మరియు ఒక మైక్ సెట్ విరాళంగా అందించారు. |
| | 4. నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్, పాలు, పండ్లు, డ్రైఫ్రూట్స్ పంపిణీ చేశారు. |
| గుంతకల్లు : | 1. అనూరాధ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. |
| | 2. అరక్షిత శిశుమందిరంలో దుప్పట్లు, స్కూలు బ్యాగ్‌లు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. |
| ఆదోని | 1. పేద విద్యార్థులకు డిక్షనరీ, నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసి అన్నదానం చేశారు. |
| | 2. 'ఫైత్ హెూమ్' లోని హెచ్ఐవి సోకిన విద్యార్థులకు అన్నదానం చేశారు. |
| అనంతపూర్ | 1. స్థానిక పేద విద్యార్థుల హాస్టల్‌కు బియ్యం, నిత్యావసర వస్తువులు అందించారు. |
| | 2. 'స్వామి దయానంద గురుకులం' అనాథ విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, పుస్తకాలు పంపిణీ చేశారు. |
| హిందూపూర్ | 1. పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, పుస్తకాలు పంపిణీ చేశారు. |
| | 2. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. |
| ధర్మవరం | 'భవిత' పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్‌లు, పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. |

## SAY YES TO SALAD AND ITS BENEFITS

Salad is no longer considered a poor man's diet. Gone are the days when the sole purpose of having a salad was to lose the stubborn and unwanted body fats. Salads can be extremely healthy and nutritious. With salads around, the long and gruesome hours in the kitchen are a thing of the past.

A bowl full of lip smacking salad, well structured with fruits, vegetables and quality oils, will do your health a world of good. Preparing salads is no rocket science. Get all the ingredients together, and switch to the way of health and nourishment. Say yes to salads and its benefits will leave you with a mouth open awe.

**The benefits of salad are :**

1. **A feeling of fullness like never before:** Experiencing an irresistible craving for food? Salad is at your service. A bowl of salad will give you a feeling of fullness, keeping the hunger pangs and cravings at bay. With salads, you don't even need to be repetitive. A little modification, and your taste buds are in for a treat.
2. **Say no to dehydration:** Most of the vegetables that go into your salad have high water content. Scorching summers or sweltering heat can leave a person dehydrated. Salads come as a great relief. It works amazingly to hydrate your body, thereby re-energizing you fully.
3. **Lettuce to fight insomnia:** If a good sleep is all that you desire, salad is what you need. 'Lectucarium', a substance found in lettuce, work miraculously to treat insomnia. All the more reasons to include lettuce leaves in your salad.
4. **The goodness of vitamins and minerals are retained:** A lot of important vitamins, minerals and some enzymes (mostly digestive, that gets denatured) are lost to cooking. Taking in raw vegetables ensure that the important vitamins and minerals are not lost. Some raw vegetables contain important enzymes (live) that can greatly aid the digestion process.
5. **A salad rich in broccoli, avocados, bell peppers, berries is a rich source of antioxidants:** Such salads work wonders and are an excellent boost for the immune system.
6. **Do not let wrinkles and saggy skin bother you:** Some of the fruits and vegetables present in the salad help in collagen synthesis, thus giving your skin a natural glow. It is needless to say that spinach, lettuce and romaine, that form an integral part of your salads, are excellent for the eyesight.
7. **Walnut oil, sunflower oil (organic), olive oil and pumpkin seed oil are rich in omega fatty acids:** Using these oils in salad dressings can be extremely beneficial.
8. **Some of the fibrous fruits and vegetables can effectively clean the intestine and colon.**

This will help you know what should go into your salad as the benefits of salad are immense.

# 50 వసంతాల ఎస్.బి.ఐ.ఎస్.యు.హెచ్.సి




**గుం**టూరు మాక్ సొసైటీ సర్వసభ్య సమావేశం జూన్ 22న గుంటూరు మెడికల్ కాలేజీ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా మన ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.యస్.ఆర్.శర్మగారు మరియు అధ్యక్షులు కా॥ఎన్.రాధాకృష్ణన్‌గారు గౌరవ అతిథిగా హాజరు అయ్యారు. గుంటూరు సొసైటీ అధ్యక్షులు కా॥సలాం, గుంటూరు మాడ్యూల్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥పి.ప్రసాద్, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీలు కా॥ శ్రీనివాసాచార్యులు, కా॥ పి.వి.రావు మరియు ఇతర ఆఫీస్ బేరర్లు వేదికపై ఆసీనులయ్యారు. ముఖ్య అతిథులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

ప్రార్థనా గీతం, జ్యోతి ప్రజ్వలనతో సభా కార్యక్రమం ప్రారంభమైంది. సభాధ్యక్షులు, గుంటూరు సొసైటీ ప్రెసిడెంట్ కా॥సలాం గారు మాట్లాడుతూ గుంటూరు సొసైటీ లాభాల బాటలో నడుస్తూ ప్రథమ స్థానంలో నిలపటానికి కా॥ వి.వి.యస్.ఆర్.శర్మగారి సలహాలు, సూచనలే ప్రధాన కారణమన్నారు. అలాగే గుంటూరులో గెస్ట్‌హౌస్ నిర్మాణానికి కూడ ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

యూనియన్ అధ్యక్షులు కా॥ఎన్.రాధాకృష్ణన్ గారు మాట్లాడుతూ గుంటూరు సొసైటీ అంకిత భావంతో పనిచేస్తున్నదని, ఆర్థిక క్రమశిక్షణ ఉన్నప్పుడే 60 లక్షల లాభం సాధించగలదని అలాగే సభ్యులకు మరిన్ని మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. మన యూనియన్ ఐక్యతకు మారుపేరనే గొప్ప పేరున్నదని, ఆ గౌరవాన్ని రాబోయే తరాలకు కూడ తీసికెళ్ళాల్సిన బాధ్యత యువకామ్రేడ్స్‌దే అన్నారు. పదవీ విరమణ చేయబోతున్న సొసైటీ ప్రెసిడెంట్ కా॥సలాం తన పదవీకాలంలో సొసైటీకి గొప్ప సేవలు అందించారని అభినందించారు. అలాగే డి.జి.ఎస్ కా॥ప్రసాద్ కూడ ప్రణాళికాబద్ధంగా పనిచేసి మంచి పేరు సంపాదించుకున్నారన్నారు. తను చెన్నై సర్కిల్ నుండి హైదరాబాద్ సర్కిల్‌కి వచ్చినప్పుడు యూనియన్‌లో ఆఫీస్ బేరర్ కావటానికి కీ॥శే॥ కా॥తారక్‌నాథ్ గారే కారణమని వారిని స్మరించుకున్నారు.

వైస్ ప్రెసిడెంట్ కా॥విజయమోహన్ మాట్లాడుతూ కా॥సలాం పర్యవేక్షణలో గుంటూరు సొసైటీ సురక్షితంగా ఉందన్నారు. కా॥వి.వి.ఎస్.ఆర్. శర్మగారు మరియు కా॥రాధాకృష్ణన్ కార్యసాధనే, ధ్యేయంగా కలవారని ప్రశంసించారు. ఇక డి.జి.ఎస్.కా॥ప్రసాద్ సభ్యుల కష్టాన్ని తన కష్టంగా భావించి వారి బాగోగుల కోసం తపించేవారని తన అభిప్రాయాన్ని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న మరో అతిథి డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రేమ్‌జీ గుంటూరు మాక్ సొసైటీ లాభాల బాటలో పయనిస్తోందని, రాబోయే రోజుల్లో కూడ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అభినందనలు తెలియజేశారు.

అనంతరం డిప్యూటీ జనరల్ సెక్రటరీ కా॥ప్రసాద్ గారు మాట్లాడుతూ కా॥ వి.వి.ఎస్.ఆర్.శర్మగారు గొప్ప విజన్ వున్న నాయకుడని, వారి సహాయసహకారాల వల్లనే గుంటూరులో గెస్ట్‌హౌస్ నిర్మాణం సాధ్యమైందన్నారు. కా॥తారక్‌నాథ్, కా॥ఎం.వి.మురళి, కా॥శర్మ గారు వంటి నాయకులతో కలసి పనిచేయటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. యూనియన్ మనకు ఏం చేసిందనే కాకుండా, యూనియన్ ముందుకు వెళ్ళడానికి మనం ఏం చేశామని, చేయగలమని యువ కామ్రేడ్స్ అందరూ ఆలోచించాలని, యూనియన్ పతాకాన్ని సగర్వంగా నిలబెట్టాలని పిలుపునిచ్చారు. ఆగస్ట్‌లో గుంటూరులో జరుగనున్న జనరల్ బాడీ మీటింగ్‌ని దిగ్విజయం చేయాలని కోరారు. తనతో బాటు పదవీ విరమణ చేయనున్న కా॥ఎన్.రాధాకృష్ణన్, కా॥సలాం గారికి అభినందనలు తెలియజేశారు.

ప్రధాన కార్యదర్శి కా॥వి.వి.ఎస్.ఆర్.శర్మ గుంటూరు సొసైటీ ఆర్థిక క్రమశిక్షణ కలిగిందని మెచ్చుకున్నారు. 1969లో ఏర్పడిన మన యూనియన్ 2019లో స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకుంటున్నదని,







అందుకు ఎందరో నాయకులు బాటలు వేశారని, వారిని స్మరించుకోవటం మన కర్తవ్యమన్నారు. ఆగస్ట్ నెలలో గుంటూరులో జనరల్ బాడీ మీటింగ్ జరుగుతుందని, స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకోవటం ఒక ప్రక్క ఆనందాన్ని కలిగిస్తుండగా, రాష్ట్ర విభజన కారణంగా మన యూనియన్ కూడ రెండు సర్కిల్స్‌గా విడిపోవలసి రావటం బాధాకరమని కానీ ఇది తప్పని పరిణామమన్నారు.

గుంటూరులో గెస్ట్‌హౌస్ నిర్మాణం జరగటం సంతోషంగా ఉందన్నారు. అఖిల భారత స్థాయిలో ఫెడరేషన్ బాగా పనిచేయటంలో మన సర్కిల్ కీలకపాత్ర పోషించిందని దీనిలో ఎలాంటి అతిశయోక్తి లేదని స్పష్టం చేశారు. మనం సాధించిన విజయాల చరిత్ర మరే ఇతర యూనియన్‌కు లేదన్నారు. మేనేజ్‌మెంట్ ఎన్ని చెప్పినా అగ్రిమెంట్ మీద మనం సంతకం చేస్తే గాని ఉద్యోగస్తుల సర్వీసు నిబంధనలు కార్యరూపం దాల్చవని సభ్యుల కరతాళ ధ్వనుల మధ్య తెలియజేశారు. కెరీర్ ప్రోగ్రేషన్, మెడికల్ రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో బెనిఫిట్స్ సాధించామని, దీనికి కారణం మెంబర్ల సహకారమేనన్నారు. రానున్న వేతన సవరణ ఆశావహంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. కా॥ప్రసాద్ డి.జి.ఎస్ అయిన తక్కువ వ్యవధిలోనే సభ్యుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించారని ప్రశంసించారు. కా॥సలాం, కార్యదక్షత, కమిట్‌మెంట్ ఉన్న నాయకుడని కొనియాడారు.



ఈ సభా కార్యక్రమంలో అసిస్టెంట్ జనరల్ సెక్రటరీలు కా॥శ్రీనివాసాచారి, కా॥పి.వి.రావు, అసిస్టెంట్ ట్రెజరర్ కా॥కె. కోటిరెడ్డి, రీజనల్ సెక్రటరీలు కా॥కె.వి.రావు, కా॥సుధాకర్, కా॥వెంకటేశ్వరబాబు, కా॥నరేంద్రలు కూడ ప్రసంగించారు.

అనంతరం కా॥వివిఎస్ఆర్ శర్మ, కా॥ఎన్.రాధాకృష్ణ, కా॥ప్రసాద్, కా॥సలాంలను గుంటూరు మాడ్యూల్ నాయకులు సత్కరించారు.

కా॥వెంకటేశ్వర బాబు వందన సమర్పణతో సభా కార్యక్రమం ముగిసింది.

## FASCINATING FACTS

- More than 75% of all countries are north of the equator.
- 2 million hydrogen atoms would be required to cover a full stop (.).
- Hawaii officially became apart of the US in 1900.
- The D.C. in Washington D.C. stands for District of Columbia.
- New York contains 920km (571miles) of shoreline.
- The Dead Sea is actually an inland lake.
- There are no rivers in Saudi Arabia.
- The largest exporter of sugar is Cuba.
- Dirty snow melts quicker than clean snow.
- Icelandic phone books are listed by first names (not surnames).
- 1 gigayear = 1,000,000,000,000 years.
- The water in the Dead Sea is so salty that its easier to float than sink.
- Rio de Janeiro translates to river of January.
- The Moons diameter is 3,476km.
- New York's Central Park was opened in 1876.
- The subject of the first printed book in England was about chess.

## బ్యాంకులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రైవేటైజేషన్ దివ్యౌషధమేం కాదు

ప్రస్తుతం మన బ్యాంకింగ్ వ్యవస్థకు మొండి బకాయిలు మోయలేని భారంగా తయారయ్యాయన్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సమస్య ప్రధానంగా ప్రభుత్వరంగ బ్యాంకుల్లోనే ఎక్కువగా కనిపిస్తున్నప్పటికీ ఐ.సి.ఐ.సి.ఐ.బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ లాంటి ప్రయివేటు బ్యాంకుల్లో కూడా ఇది తీవ్రంగానే ఉంది. యాజమాన్య విధానాల్లో లోపాలు, పారదర్శకత లోపించడం లాంటివి ఈ సమస్య తీవ్రతకు దోహదం చేశాయని చెప్పవచ్చు. ప్రయివేటు బ్యాంకుల్లో కూడా మొండిబకాయిల సమస్య పెనుభారంగా కనిపించడాన్నిబట్టి ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రయివేటీకరణ ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పడం కష్టం. బ్యాంకింగ్ రంగ సంస్కరణలు ప్రధానంగా ఈ క్రింది నాలుగు విషయాల మీద దృష్టి కేంద్రీకరించవలసి ఉంది.

1. ఋణాల పునర్వ్యవస్థీకరించడం ద్వారా గాడిలోపడే ప్రాజెక్టులకు పునరుజ్జీవం కల్పించడం ద్వారా కొంతమేరకు మొండిబకాయిల భారం తగ్గించడం.

2. ప్రభుత్వరంగ బ్యాంకుల నిర్వహణ, యాజమాన్య విధానాలను మెరుగుపరచడం.

3. రిస్క్‌ను బ్యాంకింగేతర సంస్థలకు, మార్కెట్‌కు బదిలీచేయడం ద్వారా బ్యాంకులకు రిస్క్ భారాన్ని తగ్గించడం.

4. బ్యాంకులకు మరీ ముఖ్యంగా ప్రభుత్వరంగ బ్యాంకులకు ప్రభుత్వ ఆదేశాల సంఖ్యను, భారాన్ని క్రమేణా తగ్గిస్తూ రావడం.

ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రయివేటీకరణ వాంఛనీయమా కాదా అన్న విషయం మీద వివిధ సైద్ధాంతిక దృక్పథాలను అనుసరించే వాళ్లు వాళ్ల వాళ్ల సిద్ధాంతాలకు అనుగుణంగా అభిప్రాయాలు వ్యక్తం చేస్తుంటారు. తక్కువ ప్రావీణ్యత ఉన్నా సరిపోయే ఉద్యోగాలకు కూడా ప్రయివేటు రంగం కంటే ఎక్కువ వేతనాలు చెల్లించవలసిరావడం, సీనియర్ మేనేజ్‌మెంట్ స్థానాలకు ప్రయివేటు రంగంకంటే తక్కువ చెల్లించడం, ప్రభుత్వ ఆదేశాలను తు.చ.తప్పకుండా పాటించవలసిరావడం, సి.వి.సి/సి.బి.ఐ.నిఘానేత్రాల నీడలో పనిచేయవలసి రావడం లాంటి ప్రతికూల పరిస్థితుల నుంచి విడుదల కల్పిస్తే ప్రభుత్వరంగ బ్యాంకుల పనితీరు గణనీయంగా మెరుగుపడవచ్చు. కాని అలాంటి స్వాతంత్ర్యం లభించాలంటే ప్రభుత్వరంగ బ్యాంకులకు ప్రభుత్వానికీ మధ్య కొంచెం దూరం ఉండాలి. కానీ మెజారిటీ వాటాలు ప్రభుత్వానివే అయినప్పుడు ప్రభుత్వరంగ బ్యాంకులకు ఆ గ్యాప్ లభించడం కష్టం. అదే సమయంలో ప్రయివేటీకరణ జరిగితే ప్రభుత్వరంగ బ్యాంకుల రుగ్మతలన్నీ నయమవుతాయన్న గ్యారంటీ కూడా లేదు.

కొన్ని ప్రయివేటురంగ బ్యాంకుల నిర్వహణ కూడా చాలా లోపభూయిష్ఠంగా ఉండడం జగమెరిగిన సత్యమే. బ్యాంకుల నిర్వహణ అత్యున్నత ప్రమాణాల కనుగుణంగా సాగడంలో యాజమాన్యం ఎవరి హస్తాల్లో ఉన్నదన్న విషయం ఒకానొక అంశం మాత్రమే అని మనం గుర్తించాలి. యాజమాన్యం ఎవరిదన్న విషయంతో నిమిత్తం లేకుండా బ్యాంకుల నిర్వహణను మెరుగుపరచడానికి ఆచరణాత్మకమైన చర్యలు చేపట్టాలి.

బ్యాంకుల పనితీరు మెరుగుపరచడానికి నిర్వహణ సరిగాలేని బ్యాంకులను బాగా నడుస్తున్న బ్యాంకులతో విలీనం చెయ్యడం అవసరమన్న ప్రత్యామ్నాయ ప్రతిపాదనకూడా ఉంది. అయితే ఈ చర్యవల్ల సమిష్టి సామర్థ్యం మెరుగవుతుందని నమ్మకంగా చెప్పలేకపోతున్నారు. సాంస్కృతికపరమైన వైవిధ్యం కారణంగా విలీనాలకు ఆమోదం లభించడం కూడా కష్టమే. సజావుగా పనిచేస్తున్న బ్యాంక్ యాజమాన్యం తన నిర్ణయాలను సరిగా పనిచేయని బ్యాంక్‌లో ఉన్న సిబ్బందికి ఆగ్రహం కలిగించకుండా అమలు చేయగలుగుతుందా లేదా అన్న విషయం మీదే ఫలితాలు ఆధారపడి ఉంటాయి.


ఇప్పటికే భారతీయ స్టేట్ బ్యాంక్‌లో అసోసియేట్ బ్యాంకుల విలీనం జరిగింది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా, విజయాబ్యాంక్, దేనాబ్యాంక్‌లు కూడా విలీనమయ్యాయి. ఇప్పటివరకైతే వాటివల్ల చెప్పుకోదగ్గ స్థాయిలో సత్ఫలితాలు లభించిన దాఖలాలు లేవు. ఇంకా కొంతకాలం ఆగితే ఈ విలీనాలవల్ల ప్రయోజనం లభించిందా లేదా అన్న విషయం తెలిపోతుంది.

బ్యాంకులు భారీస్థాయిలో రిస్క్ స్వీకరణ చేయవలసి రావడం కూడా జగమెరిగిన సత్యమే. ఇతరదేశాల్లో మార్కెట్లకే వదిలేసే వడ్డీరేట్ల రిస్క్ కూడా ఇక్కడ బ్యాంకులే భరిస్తున్నాయి. ఈక్విటీ, సబార్డినేట్ రుణాలు లాంటి ఇతర మార్గాలు అధిక వ్యయంతో కూడుకొన్నవి కావడం వల్ల ఎక్కువ ప్రాజెక్ట్ రిస్క్ బ్యాంకులే భరిస్తున్నాయి. హౌసింగ్ డెవలపర్స్‌కు ఋణాలివ్వడం ఎక్కువ రిస్క్‌తో కూడుకున్న వ్యవహారం కాబట్టి బ్యాంకులు సాధారణంగా అలాంటి ఋణాలివ్వడానికి ముందుకు రావు. కానీ బ్యాంకులనుండి ఋణాలు తీసుకొనే బ్యాంకింగేతర ఫైనాన్స్ కంపెనీలు మాత్రం డెవలపర్స్‌కు ఋణాలిస్తాయి. ఆవిధంగా మళ్లీ రిస్క్ దొడ్డిదారిలో బ్యాంకుల్లోకి ప్రవేశిస్తోంది. బ్యాంకులకు రిస్క్ తగ్గాలంటే నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు తమ ఆర్థిక వనరులను నేరుగా మార్కెట్‌నుంచే సమకూర్చుకోవాలి.

ప్రభుత్వరంగ బ్యాంకులకు ప్రభుత్వ ఆదేశాల సంఖ్య, భారం క్రమేణా తగ్గిస్తూ పోవాలి. సుదీర్ఘకాలంగా ప్రభుత్వరంగ బ్యాంకుల మీద ప్రభుత్వ ఆదేశాల అమలు భారం పెరుగుతూ వస్తోంది. వాటి అమలు ద్వారా ప్రభుత్వరంగ బ్యాంకులకు జరిగే ఆదాయనష్టం మాత్రం భర్తీ కావడం లేదు. ఒక ప్రభుత్వ ఆదేశం ప్రజాప్రయోజనాలరీత్యా అవసరమైతే దాని అమలుకయ్యే వ్యయాన్ని బడ్జెట్ వనరులనుంచి ప్రభుత్వరంగ బ్యాంకులకు చెల్లించడమే హేతుబద్ధంగా ఉంటుంది. ఈ ప్రభుత్వ ఆదేశాల అమలుభారం ప్రయివేటురంగ బ్యాంకుల మీద ఏ మాత్రం కూడాపడడం లేదు. అలాగే కొన్ని రంగాలకు ఋణాలకు సంబంధించి ప్రభుత్వం విధిస్తున్న టార్గెట్ల ఫలితంగా ప్రభుత్వరంగ బ్యాంకులు తగినన్ని జాగ్రత్తలు పాటించకుండా రుణాలు మంజూరు చేయవలసి వస్తోంది. తత్ఫలితంగా భవిష్యత్తులో ఆ ఋణాలు మొండి బకాయిలుగా మారే ప్రమాదముంది. అలాగే తరచుగా జరుగుతున్న రుణమాఫీలు కూడా పరపతి సంస్కృతిని బలహీనపరుస్తున్నాయని రిజర్వుబ్యాంక్ ఎన్నో మార్లు గట్టిగానే వాదించింది. ఈ రుణమాఫీలవల్ల దీర్ఘకాలంలో రుణాల లభ్యత క్షీణించే ప్రమాదముంది. వ్యవసాయ రంగానికి చేయూతనివ్వవలసిందే, అయితే రుణమాఫీలు అందుకు మార్గం కాకూడదు. ఈ విషయం మీద అన్ని పార్టీలు కూడబలుక్కొని ఒక ఏకాభిప్రాయానికి రావడం దేశ ప్రయోజనాల రీత్యా ఆవశ్యకం.

(–'ది హిందూ' దినపత్రికలో ప్రచురించిన శ్రీరఘురామ్‌రాజన్ (ఆర్.బి.ఐ.మాజీ గవర్నర్) గారి వ్యాసంలోని కొన్ని అంశాలను ఇక్కడ ప్రచురించాము)

## VIGILANT - CARTOON






1. Ngultrum is the currency of which country ?
2. Santoor soap is from which group ?
3. What is SD in Micro SD?
4. Filmfare was owned by which group ?
5. Which is the last state to implement GST?
6. What in financial terms known as "instead of purchasing all fruits in markets we just purchase a fruit salad ?
7. Which is Asia's biggest plastic company ?
8. Which was the first Indian bank to open an international branch in London ?
9. What currency connect the countries Mexico, Chile, Argentina & Colombia ?
10. "Being Human" is non profit charitable organization, an NGO started by which Bollywood super star ?

*Compiled by :* **Com. V. Siva Rama Krishna**
Kovanur Branch

**(For Answers, please see next month issue)**

## ANSWERS FOR THE MAY 2019 QUIZ

1. Tata Nagar
2. Whatsapp
3. Bhag Milkha Bhag
4. Bachendra Pal
5. India
6. Rexona
7. Digitalisation of all books in US
8. Mahatma Gandhi
9. Indian Railways
10. Authors who complete unfinished books

## e-CIRCULARS ISSUED DURING MAY - 2019

INTERNET BANKING (RINB): IMPORTANCE OF ACTIVATION OF INB USERS
R&DB/DB&NB/DP-INB/1/2019 - 20 DATED 03/05/2019

LEASE RENTAL DISCOUNTING(LRD) SCHEME: REVIEW & MODIFICATIONS
CCO/CPPD-ADV/13/2019 - 20 DATED 03/05/2019

STAFF: MISCELLANEOUS PAYMENT OF DEARNESS ALLOWANCE FOR THE MONTHS OF MAY, JUNE & JULY 2019
CDO/P&HRD-IR/10/2019 - 20 DATED 04/05/2019

SOCIAL SECURITY SCHEME ATAL PENSION YOJANA (APY) PAYMENT OF INCENTIVE TO STAFF & BCS/CSPS
NBG/FIMF-SSS/3/2019 - 20 DATED 06/05/2019

YONO: INSTA HOME TOP-UP LOAN
NBG/RE,H&HD-HOME TOP/16/2019 - 20 DATED 06/05/2019

SOP: ATM/ADWM (RECYCLER)/CDM/KIOSK REPLACEMENT & DISPOSAL GUIDELINES
NBG/NBG/AC-NBG-ATM/1/2019 - 20 DATED 07/05/2019

CENTRAL KNOW YOUR CUSTOMER RECORDS REGISTRY (CKYCR) INTRODUCTION OF CHECKLIST
R&DB/OPS-KYC/KYC/3/2019 - 20 DATED 13/05/2019

REPLACEMENT OF DESKTOPS (PCS) OLDER THAN 5 YEARS
IT/GLOBALIT-PE-1/5/2019 - 20 DATED 14/05/2019

AGRI. BUSINESS: PRODUCE MARKETING LOAN (PML)
NBG/ABUAC&IR-PML/1/2019 - 20 DATED 14/05/2019

MERCHANT ACQUIRING BUSINESS STANDARD OPERATING PROCEDURE (SOP) ANNUAL REVIEW OF MERCHANTS AS “SMALL MERCHANTS”
R&DB/P&SP/MAB/4/2019 - 20 DATED 14/05/2019

NRI SERVICES: COMPLIANCE AND BUSINESS DASHBOARDS ON BANK'S NRI BUSINESS
NBG/PBBU/NRI-GEN/5/2019 - 20 DATED 14/05/2019

PROCEDURE ON CASH RECEIPTS: MODIFIED INSTRUCTIONS
NBG/AGNYBKG-URRBCH/6/2019 - 20 DATED 16/05/2019

ADVANCES- POST SANCTION MONITORING
CCO/CPPD-ADV/23/2019 - 20 DATED 17/05/2019

FRAUD IN HIGH VALUE LOAN ACCOUNTS : TIMELY DETECTION, REPORTING AND MONITORING MEASURES
RISK/FMD-FRAUD/1/2019 - 20 DATED 17/05/2019

STAFF DEPOSITS PAYMENT OF 1% ADDITIONAL RATE OF INTEREST MASTER CIRCULAR
CDO/P&HRD-IR/17/2019 - 20 DATED 20/05/2019

REVISION IN RATE OF INTEREST W.E.F. 10.05.2019
NBG/PBU/PL-MCLR/9/2019 - 20 DATED 20/05/2019

STANDARD OPERATING PROCEDURE (SOP) PUBLISHING OF PHOTOGRAPHS OF WILFUL DEFAULTERS IN NEWSPAPERS
CCO/CPPD-ADV/25/2019 - 20 DATED 21/05/2019

E-WASTE MANAGEMENT: REVISED PANEL OF VENDOR PARTNERS
IT/GLOBALIT-PM&C/6/2019 - 20 DATED 22/05/2019

PERFORMANCE AND FINANCIAL ANALYSIS
CCO/CPPD-ADV/27/2019 - 20 DATED 22/05/2019

MASTER CIRCULAR ON TAKEOVER NORMS - REVISION
CCO/CPPD-ADV/30/2019 - 20 DATED 23/05/2019

REHBU: DELEGATION OF FINANCIAL POWERS AND REVAMPING OF CREDIT COMMITTEE AND SYSTEMS IN CIRCLES CHANGES IN SANCTIONS/ CONTROL OF HOME LOANS IN LOS
NBG/RE,H&HD-HL/18/2019 - 20 DATED 23/05/2019

PBBU: AUTO LOAN SANCTIONING OF MAXIMUM THREE CAR LOANS TO SAME INDIVIDUALS FOR PERSONAL USE
NBG/PBU/AL-AUTOLOAN/5/2019 - 20 DATED 24/05/2019

PBBU: AUTO LOANS SEIZURE & AUCTION OF VEHICLE REVISED STANDARD OPERATING PROCEDURE (SOP)
NBG/PBU/AL-AUTOLOAN/6/2019 - 20 DATED 24/05/2019

HOME LOAN CAMPAIGN: HOW'S THE JOSH-RETURNS
NBG/RE,H&HD-HL CAMPA/20/2019 - 20 DATED 28/05/2019

REVISION IN DELEGATION OF ADMINISTRATIVE AND FINANCIAL POWERS RELATING TO STAFF MATTERS INCLUDING DISCIPLINARY MATTERS
CDO/P&HRD-PM/19/2019 - 20 DATED 28/05/2019

REHBU: SBI REALTY SCHEME- REVIEW/MODIFICATIONS
NBG/RE,H&HD-HL/21/2019 - 20 DATED 29/05/2019

AGRI BUSINESS: PRADHAN MANTRI FASAL BIMA YOJANA-OPERATING GUIDELINES AND STANDARD OPERATING PROCEDURE
NBG/APDM-CROPLOAN/1/2019 - 20 DATED 30/05/2019

MOBILISER CODE SALARY PACKAGE ACCOUNTS, BULK FUNCTIONALITY FOR FEEDING MOBILISER CODE
NBG/PB/C&ITU-CSP/5/2019 - 20 DATED 30/05/2019

BREMER KREDITBANK AG : CLOSURE AND MERGER OF BANK
GMUK/GMU/SP-MISC/8/2019 - 20 DATED 30/05/2019

FRAUD RISK MANAGEMENT : DETECTION AND REPORTING OF FRAUDS TO RBI
RISK/FMD-FRAUD/2/2019 - 20 DATED 31/05/2019

EXPOSURE NORMS
CCO/CPPD-ADV/33/2019 - 20 DATED 31/05/2019

**Members may send their suggestions / contributions to the Editor, Vigilant either by post to Union Office or through e-mail ID : sbisuhc.vigilant@gmail.com**

Editor, Printed & Published by : V.V.S.R. SARMA, General Secretary, SBISUHC, C/o. SBI Buildings, Bank Street, Hyderabad-500 095.
Printed at : Mallikarjuna Press, Hyderabad - 500 029.